ప్రజాశక్తి

శుక్రవారం 22 ఆగస్టు 2025   8 పేజీలు

గుంటూరు   పల్నాడు

రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులు

- రూ.904 కోట్లకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం
- అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌కు అనుమతి
- టిడిపి కార్యాలయం లీజు 99 ఏళ్లకు పొడిగింపు
- ఎకరానికి రూ.వెయ్యి అద్దె ప్రాతిపదికన కార్పొరేషన్‌కు చెల్లింపు
- నేచురోపతి వైద్యాలయానికి నడింపాలెంలో భూమి కేటాయింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.904 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాలని గురువారం జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం నిర్ణయించింది. పురపాలక శాఖ ఆధ్వర్యంలో సిఆర్‌డిఎ పరిధిలో అమరావతి క్యాపిటల్ సిటీ, ఆంధ్రప్రదేశ్‌లో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ కింద గ్రామ పంచాయతీల్లోని ల్యాండ్ పూలింగ్ సిస్టమ్‌లోని జోన్లలో మౌలిక సౌకర్యాల అభివృద్ధికి, ఏడేళ్ల నిర్వహణ, రక్షణతో ఇంజినీరింగ్, అభివృద్ధి మౌలిక సదుపాయాల సదుపాయాల కోసం రూ.904.00 కోట్లకు పరిపాలనా ఆమోదం తెలిపారు. దీనివల్ల అమరావతి నిర్మాణ పనులు వేగవంతమయ్యేందుకు, మౌలిక వసతుల కల్పన త్వరితగతిన చేపట్టేందుకు వీలు కలుగుతుందని సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి మీడియాకు తెలిపారు. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్, ఐబిఎం క్వాంటం కంప్యూటర్ ఇన్‌స్టాలేషన్‌కు ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే తొలిసారిగా ఒక క్వాంటం కంప్యూటర్ కలిగిన రాష్ట్రంగా

మంత్రి వర్గ సమావేశంలో సిఎం చంద్రబాబు, ఇతర మంత్రులు

నిలుస్తుంది. ఔషధ ఆవిష్కరణ, వ్యవసాయం, పదార్థ శాస్త్రం, కత్రిమ మేధస్సు, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో విప్లవాత్మక సామర్థ్యాలను అందిస్తుందని, విశ్వవిద్యాలయాలు పరిశోధనా సంస్థలు గ్లోబల్ భాగస్వాములతో కలసి అత్యాధునిక పరిశోధనలు చేయగలుగుతాయి. కొత్త స్టార్టప్‌లు, పరిశ్రమలు మరియు ప్రతిభావంతులైన యువతకు అవకాశాలు లభిస్తాయని మంత్రి పార్ధసారధి వివరించారు.

గుంటూరులో టిడిపి కార్యాలయానికి 2954 చదరపు గజాల మునిసిపల్ కార్పొరేషన్ భూమిని 33 ఏళ్ల కాలానికి 2017లో పొందిన అద్దె గడువును 99 ఏళ్లకు పొడిగిస్తూ మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఏడాదికి రూ.వెయ్యి చెల్లించేలా లీజు పొడిగింపునకు ఆమోదం తెలిపారు. ఎపి సిఆర్‌డిఎ నుంచి రాజధాని ప్రాంతంలో ఐనవోలు, నీరుకొండలో ఇప్పటికే 150 ఎకరాల భూమి కొనుగోలు చేసి నిర్వహిస్తున్న విట్, ▶ 2లో

మీడియాతో మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నాయకులు

28న విద్యుత్ పోరాట అమరుల స్మృతి ప్రతిజ్ఞ

వామపక్ష పార్టీలు పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఈనెల 28న అన్ని పట్టణ, మండల కేంద్రాలు, గ్రామాల్లో జరిగే విద్యుత్ పోరాట ప్రతిజ్ఞను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. గురువారం స్థానిక బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్), సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) ప్రజాపోరు, సిపిఐ (ఎంఎల్) రెడ్‌స్టార్, ఎంసిపిఐ (యు), సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీల నాయకులు పాల్గొన్నారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా ఛార్జీల పెంపును నిరసిస్తూ ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన పోరాటంలో భాగంగా 2000 సంవత్సరం ఆగస్టు 28న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ వద్ద జరిగిన ప్రభుత్వ కాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి ప్రాణాలు కోల్పోయారని, వందల మందికి బుల్లెట్ల గాయాలు అయ్యాయని, వేలాది మంది లాఠీఛార్జీలతో క్షతగాత్రలు అయ్యారని వివరించారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నాటి వీరోచిత పోరాట ఫలితంగా ఆ తర్వాత 20 ఏళ్లపాటు విద్యుత్ ఛార్జీలు పెంచటానికి ప్రభుత్వాలు ధైర్యం చేయలేదన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పోరాడతామని అమర వీరులను తలచుకుంటూ ప్రతిజ్ఞ చేయాలని కోరారు. రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం ట్రూఅప్ చార్జీలు, విద్యుత్ ఇంధన సర్దుబాటు చార్జీలు తదితర పేర్లతో భారీగా విద్యుత్తు చార్జీల భారం మోపటం ప్రారంభించిందని, స్మార్ట్ మీటర్లు బిగించి విద్యుత్తు ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టిందని అన్నారు. కూటమి నాయకులు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ భారాలను, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించినా అధికారంలోకి రాగానే విద్యుత్ ▶ 2లో

కాకుమానులో



నరసరావుపేటలో

తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీల కార్యకర్తలు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో గురువారం నిరసనలు చేపట్టారు. పలుచోట్ల మానహారాలుగా ఏర్పాడ్డారు. తహశీల్ధార్ కార్యాలయం, ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద నిరసనలు తెలిపి అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు.

వార్తలు 4, 5 పేజీల్లో

మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

చరిత్ర వక్రీరణకే పాఠ్యాంశాల్లో మార్పులు

ప్రజాశక్తి-గుంటూరు

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) రూపొందించిన పాఠ్యాం శాల్లో చేసిన పలు మార్పులు వాస్తవ చరిత్రను వక్రీకరించే విధంగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. 'పాఠ్యాంశాల తొలగింపు – చరిత్ర' అనే అంశంపై స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో గురువారం సెమినార్ నిర్వహించారు. జాషువా విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ నాయకులు ఎమ్‌డి షేకీలా బేగం అధ్యక్షత వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ మతపరమైన దృక్కోణంలో చేస్తున్న మార్పులు యువతరం, ముఖ్యంగా విద్యార్థుల ఆలోచనలను కలుషితం చేస్తాయన్నారు. 8వ తరగతి సాంఘిక శాస్త్రంలో 13 నుండి 17 శతాబ్ధం వరకు ఉన్న చరిత్రను తిరగరాశారని, వాస్తవాల ఆధారంగా చరిత్రను రూపొందించాలని అన్నారు. మొఘల్ రాజుల సైన్యంలో రాజపుత్రులు, హిందూ రాజుల కాలంలో ముస్లిములు సేనాధిపతులుగాను ఉండేవారని తెలిపారు. విద్యారంగ పరిరక్షణ రాష్ట్ర కన్వీనర్ రమేష్ పట్నాయక్ మాట్లాడుతూ గతంలో డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని, దేశ తొలి విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు సంబంధించిన పలు అంశాలను చరిత్ర పాఠ్యాంశాల నుండి తొలగించారని చెప్పారు. వాస్తవాలు, సత్యాన్వేషణ చరిత్రకు మూలాధారమని, మతాచారాల మధ్య పరస్పర గౌరవం, మత సామరస్యం వల్లనే దేశ ప్రతిష్ట నిలబడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎ.హరి, వివికె.సురేష్, విశ్రాంత అధ్యాపకులు ఎం.హనుమంతరావు, లెక్చరర్ కె.రాజు, విశ్రాంత ఇంజనీర్ జి.వెంకట్రావు, కె.ప్రేమకుమార్, వి.సదాశివరావు, టి.ఆర్.చాందిని, ఎ.కళ్యాణి, అబ్దుల్ సలీం, బి.లక్ష్మణరావు, ఎం.సాంబశివరావు, పిఎస్.శేఖరరెడ్డి పాల్గొన్నారు.

విసిగివేసారి భూముల్లోకి రైతులు..

- వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సాగుకు సిద్ధం
- అటవీ శాఖాధికారులు అడ్డుకోవడంతో మళ్లీ ఆందోళన

ప్రజాశక్తి - అచ్చంపేట

పొలాల వద్ద రైతులు, నాయకులతో మాట్లాడుతున్న అటవీ శాఖాధికారులు

రెండేళ్లుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిన చెరుకుంపాలెం గ్రామం రైతులు చివరికి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తమ పొలాల సాగుకు గురువారం ఉపక్ర మించారు. రైతులు ఆయుధం తిరుపతయ్య , కొంపెర్ల ఆదాము, కెకె రెడ్డి, వల్లపు వెంకటేశ్వర్లు, సుంకర భానురావు మండలంలోని తాళ్లచెరువు రెవెన్యూ పరిధిలోని చెరుకుపాలెం, కొత్తపల్లి గ్రామస్తులకు1993లో సర్వే నంబర్ 320, 321 322 సుమారు 55 మందికి డీకే పట్టాలు మంజూరు చేసింది. వీరిలో 18 మంది రైతులు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసెళ్లగా వారు ఇటీవల వచ్చి ఆ భూములు సాగుకు పూనుకుంటే అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. ఆ భూములు అటవీశాఖవని రైతులపైకేసులు నమోదు చేశారు. తహశీల్ధార్, ఆర్‌డిఒ, ▶ 2లో

వైకల్యం కనిపిస్తున్నా పింఛన్లు రద్దు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని గొట్టిపాడుకు చెందిన కట్టా కోటేశ్వరరావు, మమత దంపతు రెండో కుమార్తె పుట్టు వికలాంగురాలు. నడవలేదు, మాట్లాడలేదు. సోరియాసిస్, ఇతర ఆరోగ్య సమస్యలూ ఉన్నాయి. వైద్యం చేయించినా ఫలితం దక్కలేదు. పదేళ్ల ఆ బాలిక 2019 నుండి పింఛను పొందుతుండగా ప్రస్తుతం తొలగించారు. ఆ బాలికను ఎత్తుకుని తల్లి ఎంపిడిఒ కార్యాలయానికి వచ్చారు.... నడింపాలేనికి చెందిన షేక్ గౌస్య నడవలేక మంచానికే పరిమితమైంది. ఫిట్స్‌కుడా వస్తుంటాయి. ఆమె పింఛనూ రద్దు చేయగా ఆమె కుటుంబీకులు ఎంపిడిఒ కార్యాలయం వద్దకు నానా ఇబ్బందులు పడుతూ ఆమెను తీసుకొచ్చారు. ఈ విధంగా మండలంలోని పలువురు వికలాంగుల పింఛన్లను రద్దు చేయడంతో ▶ 2లో

బాధితులు అను, గౌస్యతో వారి కుటుంబీకులు

మహిళ దారుణ హత్య - బంగారం చోరీ

2వ పేజీ

నశీర్ వ్యవహారంపై సిఎం అసంతృప్తి

మంత్రి వర్గ సమావేశంలో చర్చ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో పలువురు టిడిపి ఎమ్మెల్యేల వ్యవహారశైలిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల ఒక టిడిపి నాయకురాలితో ఆయన వీడియో కాల్‌లో మాట్లాడినట్లు బహిర్గతం అయిన వీడియో వివాదస్పదమైన విషయం తెలిసిందే. ఆ తరువాత మరో కార్యకర్త ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం ఈ అంశం సిఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది. దీనిపై నివేదిక ఇవ్వాలని పార్టీ యంత్రాగాన్ని చంద్రబాబు ఆదేశించారు. ఇదే అంశంపై గురువారం మరో సారి మంత్రి వర్గ సమావేశంలో చర్చకు వచ్చింది. ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు నియంత్రణ చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. మంత్రి లోకేష్ కూడా నశీర్ వ్యవహార శైలిపై ఇతర మంత్రులతో చర్చించినట్టు తెలిసింది. మంత్రి నాదెండ్ల మనోహర్ తన శాఖలోని ఫైళ్ల క్లియరెన్సులో జాప్యమవుతోందని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించినట్టు తెలుస్తోంది.

బ్యారేజీకి కొనసాగుతున్న వరద ఉధృతి

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రకాశం బ్యారేజీకి వరద నీటి ఉధృతి కొనసాగుతోంది. గురువారం బ్యారేజ్ వద్దకు 5 లక్షల 5 వేల 976 క్యూసెక్కుల నీరు రాగా అంతే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా, తూర్పు డెల్టా, ఏలూరు, బందర్ రైవిస్ కాల్వలకు 12,154 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్ధార్ డి.సీతారామయ్య కోరారు.

28న విద్యుత్ పోరాట అమరుల స్మృతి ప్రతిజ్ఞ

(మొదటి పేజీ తరువాయి)

చార్జీలు పెంచారని విమర్శించారు. ఇప్పటి దాకా రూ.15వేల కోట్ల భారం మోపారని, స్మార్ట్ మీటర్లను కొనసాగిస్తున్నారని అన్నారు. మొదట ప్రభుత్వ కార్యాలయాలకు, తర్వాత వాణిజ్య సంస్థలకు, ఇప్పుడు గృహాలకు బిగిస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే బిల్లులు భారీగా పెరుగుతాయని, స్మార్ట్ మీటర్లను ప్రజలంతా వ్యతిరేకించాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.మాల్యాద్రి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి వి.నరసింహరావు, సిపిఐ (ఎంఎల్) రెడ్‌స్టార్ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.హరిప్రసాద్, సిపిఐ (ఎంఎల్) ప్రజాపోరు నాయకులు పి.కోటేశ్వరరావు, ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి ఎ.వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇ.అప్పారావు, కె.నళినీకాంత్, ఆయా పార్టీల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు జీతాలు పెంచాలి

ప్రజాశక్తి - కాకుమాను

దేశ వ్యాప్త పిలుపులో భాగంగా గురువారం కాకుమానులోని తహశీల్ధార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గుంటూరు జిల్లా గౌరవ అధ్యక్షులు జి.రమణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు తమ బడ్జెట్లో జీతాలకు కేటాయించాలని ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, గ్రాడ్యుటి జీవో మార్చి ఇవ్వాలని, టి ఏ డి ఏ జీవో వెంటనే అమలు చేయాలని, తల్లికి వందనం విడో పెన్షన్ ఇతర సంక్షేమ పథకాలన్నీ అంగన్వాడీలకు వర్తింపచేయాలని రేషన్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకునేందుకు వీలు కల్పించాలని కోరారు. 2014లో కేంద్ర ప్రభుత్వం 2019లో రాష్ట్ర ప్రభుత్వ జీతాలు పెంచిందని అప్పటినుండి ఇప్పటివరకు జీతాలు పెంచలేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు ప్రేమలత, శ్రీ వాసవి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని రేపు ధర్నా

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 23న కలెక్టరేట వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ తెలిపారు. గురువారం బ్రాడీపేటలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ధర్నా పోస్టర్‌ను సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ జీవో నెంబర్ 77ను రద్దు చేసి, పీజీ విద్యార్థులందరికీ ఫీజు రియంబర్సెమెంట్ అందించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ రూ.6400 కోట్ల బకాయిలను విడుదల చేయాలని, హాస్టల్ విద్యార్థులకు నెలకు రూ.3వేలకు మెస్ బిల్లులు పెంచాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, సొంత భవనాలను నిర్మించాలని, ఎడిట్ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మధ్యాహ్నభోజన పథకం అమలు చేయాలని, ఎయిడెడ్ విద్యాసంస్థలను నిర్వీర్యం చేస్తున్న జీవో 42, 35లు రద్దు చేయాలని, యూనివర్సిటీలలో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, వీసీ పోస్టులు భర్తీ చేయాలని, అర్హులైన అందరికీ తల్లికి వందనం ఇవ్వాలని, వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌లు ఇవ్వాలన్నారు. ధర్నా కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్.సమీర్, నగర అధ్యక్ష, కార్యదర్శులు సౌమ్య, యశ్వంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.19 కోట్ల అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ రవీంద్ర

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో రూ.19 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు జిఎంసి స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన మేయర్ ఛాంబర్‌లో నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి స్టాండింగ్ కమిటీ సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలోని త్రాగునీటి రిజర్వాయర్లు, తక్కెళ్లపాడు హెడ్‌వాటర్ వర్క్స్ మరమ్మతుల నిర్వహణకు ఆమోదం తెలిపారు. అదే విధంగా కొల్లి శారద హెూల్ సేల్ కూరగాయల మార్కెట్‌లోని 81 షాపులను వేలంలో దక్కించుకున్న లీజుదారులకు షాపులను కేటాయించటానికి ఆమోదం తెలిపారు. జిఎంసి పరిధిలోని పలు షాపింగ్ కాంప్లెక్స్‌లలో లీజు గడువు పూర్తి అయిన షాపులకు నిబంధనల ప్రకారం రెన్యువల్‌ను ఆమోదించారు. సమావేశంలో స్థాయిసంఘ సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్.మీరావలి, కొమ్మినేని కోటేశ్వరరావు, దాసరి లక్ష్మీదుర్గ, ముప్పవరపు భారతి పాల్గొన్నారు.

విసిగివేసారి భూముల్లోకి రైతులు..

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్‌కు పలుమార్లు రైతులు ఫిర్యాదు చేయగా ఆరు నెలల క్రితం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అటవీ శాఖ, రెవెన్యూ అధికారులు ఆ భూములు కొలిచి హద్దులు నిర్ణయించారు. అయినా 18 మంది రైతులకు హద్దులు చూపలేదు. సాగుకు అటవీశాఖ అధికారులు అంగీకరించడం లేదు. దీంతో బాధిత రైతులు వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో గురువారం పొలాల్లోకి వెళ్లి సాగు పనులు చేపట్టారు. ఇది తెలిసిన అటవీ శాఖాధికారులు అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌లో రైతులపై ఫిర్యాదు చేసి భూముల వద్దకొచ్చారు. రైతులు తమ పట్టాలను, ఆన్‌లైన్ రికార్డులను పోలీసులకు చూపడంతోపాటు ఆందోళనకు దిగారు. వేధింపులు కొనసాగితే అటవీ శాఖ కార్యాలయం ఎదుటే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. తహశీల్ధార్ వద్ద సమస్యను పరిష్కరించుకోవాలనే ఎస్ఐ వెంకటేశ్వర్లు సూచనలతో అక్కడికి వెళ్లి తహశీల్ధార్ కె.శ్రీనివాసరావుకు పరిస్థితిని వివరించారు. ఆర్‌డిఒ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామనే తహశీల్ధార్ హామీతో రైతులు ఆందోళన విరమించారు. 10 రోజుల్లో పరిష్కరించకుంటే పొలాలను సాగు చేసుకుంటామని రైతులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శివనాగరాణి, పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు, నాయకులు కె.నర్సరాజు, కెకె రెడ్డి, టి.హనుమంతరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహిళ దారుణ హత్య - బంగారం చోరీ

ప్రజాశక్తి - వినుకొండ

మహిళ ఒంటిపై బంగారం కోసం దోపిడీ దొంగలు దారుణానికి ఒడిగట్టిన ఘటన వినుకొండ పట్టణం కళ్యాణపురి కాలనీలో గురువారం జరిగింది. కాలనీ మొదటి లైన్‌లో నివాసం ఉంటున్న ఆలపాటి పుష్పలత (38) ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు ఆమెను దారుణంగా హత్య చేసి ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని ఎత్తుకెళ్లారు. హతురాలి భర్త రవి ఇంటి పనులు నిమిత్తం ఉదయం 11 గంటల సమయంలో బయటకు వెళ్లిన సందర్భంలో ఈ ఘటన జరిగింది. ఘటనా స్థలిని పల్నాడు ఎస్పీ కె.శ్రీనివాసరావు, పట్టణ సిఐ శోభన్‌బాబు పరిశీలించారు. రవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. క్లూస్ టీం వివరాలు సేకరించింది. పోలీస్ జాగిలాలను రంగంలోకి దించగా అవి ఘటనా స్థలి నుండి కారంపూడి రోడ్డు చెక్క వాగు వరకు వెళ్లి ఆగాయి. పుష్పలత, రవి దంపతులు గతంలో పట్టణం లోని కొత్తపేటలో అద్దె ఇంట్లో ఉంటూ రెండేళ్ల క్రితం కళ్యాణపురి కాలనీలో సొంతిల్లు నిర్మించుకొని ఇంట్లోనే

ఘటనా స్థలిని పరిశీలిస్తున్న పల్నాడు ఎస్పీ శ్రీనివాసరావు... మృతురాలు పుష్పలత ఇన్‌సెట్‌లో (ఫైల్)

కిరాణా షాపు నిర్వహిస్తున్నారు. వీరికి కుమార్తె, కుమారుడు ఉండగా కుమార్తెకు నెల క్రితం బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం రాగా కుమారుడు బీటెక్ చదువుతున్నాడు. పట్టణంలో గతంలోనూ ఇలాంటివే 3 ఘటనలు జరిగాయని, ఆభరణాలు వేసుకున్న మహిళలకు భద్రతెక్కడని పట్టణ వాసులు భయకంపితులవుతున్నారు.

రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులు

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు అదనంగా మరో 100 ఎకరాల చొప్పున కేటాయించేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ప్రత్తిపాడు మండలం నడింపాలెం గ్రామంలో రూ.5.18 కోట్లతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ యోగా అండ్ నేచురోపతి వైద్యాలయం ఏర్పాటుకు 12.96 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఆమోదం తెలిపారు. ఆయుష్‌శాఖకు ఈ భూమి బదాలయింపునకు ఆమోదించారు. రాయపూడిలో నూతనంగా నిర్మించిన ఎపి సిఆర్‌డిఎ కార్యాలయంలో నిర్మాణ సంబంధిత పనులు, ఇంటర్నల్ ఫినిషింగ్ వర్క్స్, బాహ్య అభివృద్ధి పనుల నిర్వహణకు రూ.160.00 కోట్ల పరిపాలనా ఆమోదం తెలిపారు.

గ్రేడ్ 3 ఎఎన్ఎంలకు ప్రమోషన్లు కల్పించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఏఎన్ఎం గ్రేడ్ 3 నుండి ఖాళీగా ఉన్న ఎంపి హెచ్ ఎ(ఫి మేల్) పోస్టులను పదోన్నతి కల్పించి, ఖాళీలను భర్తీ చేయాలని ఏపీ హంసా అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు బి.నాగవర్ధన్ కోరారు.ఈ మేరకు గురువారం డిఎంహెచ్ఒ డాక్టర్ కె.విజయలక్ష్మికి హంస నాయకులు వినతిపత్రం అందచేశారు. 2024 ఏప్రిల్ 1న రెగ్యులర్ అయిన ఎంపిహెచ్ఎ (ఎం), ఎంపిహెచ్ఎ(ఎఫ్), ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్‌లకు ప్రొబేషన్ డిక్లేర్ చేయటానికి కావాల్సిన పోలీసు విచారణ పూర్తి చేయించి, ప్రొబేషన్ డిక్లరేషన్ చేయాలని కోరారు. ఈ అంశాలపై డిఎంహెచ్ఒ సానుకూలంగా స్పందించి, మిగిలి ఉన్న అన్ని ఖాళీలను ఈనెల 25న కౌన్సెలింగ్ నిర్వహించి, భర్తీ చేస్తామని, రెగ్యులర్ అయిన వారికి ప్రొబేషన్ డిక్లరేషన్‌కు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

డిఎంహెచ్ఒకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వైకల్యం కనిపిస్తున్నా పింఛను రద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఆయా కుటుంబాలు ప్రభుత్వ కార్యాలయా చుట్టూ తిరుగుతూ యాతన పడుతున్నారు. ఇటీవల అధికారులు సర్వే చేపట్టగా కొంతమంది పింఛన్లను రద్దు చేసినట్లు గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌లు నోటీసులను అందించారు. నోటీసులు అందుకున్నవారు ఎంపిడిఒ కార్యాలయం వద్దకు వెళ్లాలని చెప్పడంతో వికలాంగుల కుటుంబీకులు బాధితుల్ని నానా అవస్థలు పడుతూ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. వైకల్యం కంటికి కనిపిస్తున్నా పింఛను రద్దు చేయడమేమిటని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. నియోజకవర్గంలో 189 మంది పింఛన్లు రద్దయినట్లు అధికారులు తెలిపారు.

గంజాయి అమ్ముతున్న 14 మంది అరెస్టు

ప్రజాశక్తి - పొన్నూరు : గంజాయిని అమ్మే 14 మందిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారి నుండి కిలోన్నర సరుకును స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు వివరాలను స్థానిక పట్టణ పోలిస్‌స్టేషన్‌లో తెనాలి డీఎస్పీ బి.జనార్ధన్‌రావు వెల్లడించారు. పట్టణంలోని ఇటికంపాడు రోడ్డుకు చెందిన ఫజల్, ఒరిస్సాకు చెందిన మనోజ్ ద్వారా గంజాయిని కొని దాన్ని మరికొంతమందితో కలిసి చిన్నచిన్న ప్యాకెట్లుగా అమ్ముతున్నాడు. వీరికి ఫజల్ తల్లిసైతం సహకరిస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ క్రమంలో కొంతమంది పొన్నూరు శివారులో గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో పట్టణ సిఐ వీరా నాయక్, ఎస్ఐ వి.శ్రీహరి తమ సిబ్బందితో దాడి చేసి 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. మనోజ్, ఫజల్ తల్లి ఆషా పరారీలో ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు.

పాడిరైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి- రెంటచింతల

పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే సంఘం డైరీ లక్ష్యమని డైరీ డైరెక్టర్ పి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని పాలువాయి గ్రామంలో ప్రతి రూ.100లకి రూ.4 చొప్పున రూ.2,62,529లు బోనస్ రూపేనా పంపిణీ చేశారు. ఉత్పత్తిదారులకు సంఘం డైరీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ డాక్టర్ శివరామకష్ణ పశు వైద్యులు రవితేజ సూపర్వైజర్ శివ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అన్నాచెల్లెళ్లకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న సంఘటనలో అన్నా చెల్లెళ్ళు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన సత్తెనపల్లి మండలం ధూలిపాళ్ల భాగ్యనగర్ కాలనీ సమీపంలో గురువారం జరిగింది. ఈ ప్రమాదంలో క్రోసూరు మండలం నిండుజెర్ల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అతని చెల్లెలు పావనీ తీవ్రంగా గాయ పడ్డారు. నిండుజర్ల నుండి మంగళగిరి వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని గుంటూరు నుండి పిడుగురాళ్ల వైపు వెళుతున్న కారు ఎదురుగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బైక్ మీద ప్రయాణిస్తున్న వెంకటేశ్వర్లు, పావనీ రెండు కాళ్ళకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా క్షతగాత్రులను సత్తెనపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడిపై దాడి

ప్రజాశక్తి- తాడేపల్లి

గాయపడిన మహేష్

తాడేపల్లి మండలం ఉండవల్లి సెంటర్లో రాత్రి 11గంటలకు సీతా నగరానికి చెందిన మహేష్‌పై బన్ని గ్యాంగ్ దాడి చేసింది. బీరు సీసాలు, బ్లేడ్లతో దాడి చేసి మహేష్ అనే వ్యక్తిని గాయపరిచారు. బాధితుడు తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గతంలోనూ ఇదే గ్యాంగ్ కేఎల్ రావు కాలనీకి చెందిన మరోవ్యక్తిపై దాడి చేసినట్లు తెలిసింది.

ఉండవల్లి సెంటర్లో స్వల్ప ఉద్రిక్తత

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి సెంటర్లో ఓ దుకాణాన్ని ఖాళీ చేయించే విషయంలో ఇరు గ్రూపులు బాహీబాహీకి సిద్ధపటంతో స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది. టిడిపి మండల అధ్యక్షులు దాసరి కృష్ణ రంగ ప్రవేశం చేయటంతో రాజకీయరంగు పులుము కుంది. కొంతమంది బయట వ్యక్తులు రావడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. విజయవాడ నుంచి కొంతమంది కిరాయి వ్యక్తులతో దుకాణాలను ఖాళీ చేయించేందుకు ప్రయత్నం చేశారు. దుకాణంలో ఉన్న సామాగ్రిని ఓనర్ తాలూకు మనుషులు రోడ్డు మీదకు విసిరేసారు. ఇందుకు సంబంధించి వివాదం కోర్టులో వాద, ప్రతివాదనలు కొన సాగుతున్నాయి. దుకాణదారుడు గతంలో కోర్టును ఆశ్రయిం చాడు. ఇటీవల యజమానికి అనుకూలంగా తీర్పు వెలువ రిస్తూ దుకాణం ఖాళీ చేసేందుకు కోర్టు 90 రోజుల గడువు విధించింది. సమయం ముగియకముందే దుకాణాన్ని దౌర్జ న్యంగా ఖాళీ చేయించేందుకు ప్రయత్నించారని అద్దె దారుడు ఆరోపిస్తున్నాడు. దౌర్జన్యానికి పాల్పడుతున్న యజమాని తీరును తాడేపల్లి టీడీపీ మండల అధ్యక్షుడు దాసరి కృష్ణ అడ్డుకున్నాడు. అతనిపైనా దౌర్జన్యకారులు తిరగబడ్డారు. అక్కడ ఏం జరుగుతుందో అర్థంకాక స్థానికులు భయాం దోళనలకు గురయ్యారు.

హత్యాయత్నం కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఆగస్టు 15న గుడివాడ గ్రామంలో జరిగిన హత్యాయత్నం కేసులో ముద్దాయిలను గురువారం అదుపులోకి తీసుకున్నట్లు తెనాలి రూరల్ ఎస్సై ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. కొలకలూరు ప్రాంతానికి చెందిన ఉన్నం విజయబాబుపై హత్యాయత్నానికి పాల్పడిన కొలకలూరు గ్రామానికి చెందిన శుద్ధపల్లి రవీంద్ర, గుడివాడ గ్రామానికి చెందిన చెన్నుబోయిన వెంగళరావును నందివెలుగు వద్ద అరెస్టు చేసామన్నారు. గుడివాడ గ్రామంలో తిరుపతమ్మ తల్లి ఆలయం వద్ద జరిగిన ఘటనలో విజయబాబుపై బీరుబాటిల్‌తో దాడి చేశారని, ఘటనలో అనుమానితులు పినపాటి అనిల్, సుద్ధపల్లి రాజేంద్ర, సుద్ధపల్లి దీపక్, సుద్ధపల్లి కృష్ణపై విచారణ జరపి కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు. నేరస్థలంలో సేకరించిన ఆధారాలను బట్టి నిందుతులను తెనాలి న్యాయస్థానంలో హాజరు పరిచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఇరువురిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించినట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - నాదెండ్ల

కారు జీబు ఎదురెదురుగా ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలైన సంఘటన గుంటూరు-కర్నూలు జాతీయ రహదారిలోని మండలంలోని సాతులూరు గ్రామం పెట్రోల్ బంకు సమీపంలో గురువారం చోటు చేసుకుంది. నాదెండ్ల ఎస్సై జి.పుల్లారావు తెలిపిన వివరాల ప్రకారం. మెరికిపూడి గ్రామానికి చెందిన శ్యామ్‌సుందర్ రెడ్డి నరసరావుపేట వెళుతుండగా తాడేపల్లిగూడెంకి చెందిన మనోహర్ శ్రీశైలం వెళ్లి తిరిగి వస్తున్నాడు. సాతులూరు గ్రామం పెట్రోల్ బంక్ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి రెండు వాహనాలు ఎదురుగా బలంగా ఢీకొన్నాయి. కారులోని ఎయిర్ బ్యాగ్స్ తెరచుకోవడం వల్ల పెను ప్రమాదం తప్పిందని తెలిపారు ప్రమాదంలో ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. నాదెండ్ల పోలీసులు విచారిస్తున్నారు.

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - వినుకొండ

మదమంచి పాడు శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కోరారు. గురువారం నిర్వహించిన దేవాలయ అభివృద్ధి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సుబ్బారావు, పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు.

విచారణ కోసం తాడేపల్లి పోలీస్ స్టేషన్‌కు అంబటి మురళి

ప్రజాశక్తి- తాడేపల్లి

పొన్నూరు వైసిపి ఇన్చార్జ్ అంబటి మురళి గురువారం తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఒకే విచారణ నిమిత్తం హాజరయ్యారు. ఇటీవల వరదలు వచ్చిన నేపథ్యంలో టీవీ ఛానల్ లో అమరావతి వరద మళ్లించి పొన్నూరును ముంచేసారని తప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేశారు. దీనిపై గుంటూరు ఛానల్ సెక్షన్ ఏఈ సిహెచ్ అవినాష్ రెండు రోజుల కిందట తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్వీకరించిన సీఐ వీరేంద్రబాబు విచారణ నిమిత్తం మురళిని స్టేషనుకు రావాల్సిందిగా ఆదేశించారు. ఆమేరకు ఆయన ఎంటిఎసి వైసీపీ కన్వీనర్ దొంతి రెడ్డి వేమరెడ్డిని వెంటబెట్టుకొని స్టేషనుకు హాజరయ్యారు. కృష్ణానదికి పెద్ద ఎత్తున వరద వచ్చిన నేపథ్యంలో నాలుగు రోజుల కిందట గుంటూరు ఛానల్‌కు సంబంధించి గేట్లు మొత్తం మూసివేశారని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. తప్పుడు వార్తా కథనాన్ని ఛానల్లో ప్రచారం చేసిప్రజలను భయాందోళనలకు గురి చేసిన అంబటి మురళిపై కేసు నమోదు చేసినట్లు సిఐ వీరేంద్రబాబు తెలిపారు. స్టేషన్ ఎదుట మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి అక్రమ అరెస్టులకు పూనుకుందని విమర్శించారు. ప్రజా కోర్టులో దీన్ని ఎదుర్కొంటామని చెప్పారు.

మీడియాతో మాట్లాడుతున్న అంబటి మురళి

మైనర్ యువకుడిపై దాడి నగదు అపహరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మైనర్ బాలుణ్ణి బెదిరించి లూటీ చేసిన ఘటన గురువారం కొలకలూరులో చోటు చేసుకుంది. తన పని ముగించుకుని కొలకలూరు మీదుగా తన స్వంత ప్రాంతం అనవర్లపూడి గ్రామానికి వెళ్తున్న యువ కుడిని గుర్తు తెలియని ముగ్గురు యువకులు అటకాయించి తన దగ్గర ఉన్న రూ 10 వేలు బలవంతంగా అపహరించి పరారీ అయి నట్లు తెనాలి రూరల్ ఎస్సై ఆనంద్ తెలి పారు. తన నెల జీతం తీసుకుని వెళుతుండ గా పట్టపగలే ఈ ఘటన జరిగినట్లు యువకుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. మంగళగిరి మామ్స్ కిచెన్ టీ స్టాల్‌లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని ఎస్సై తెలిపారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్ తెలిపారు.

శాంతియుతంగా నిమజ్జనం జరుపుకోండి

ప్రజాశక్తి - నరసరావుపేట

ఒకటవ పట్టణ సిఐ ఎంవీ చరణ్ గురువారం మాట్లాడుతూ నిమజ్జనం కోసం "ఫస్ట్ కం - ఫస్ట్ బేసిస్ "పద్ధతిలో అనుమతులు ఇస్తారుని రోడ్లను బ్లాక్ చేసి మండ పాలు ఏర్పాటు చేయరాదన్నారు. మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొటే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ప్లాస్టిక్ పదార్థాలను నీటిలో వేయరాదని పర్యావరణ హిత విగ్రహాలను ఉపయోగించాలన్నారు. పండుగను రాజకీయరహితంగా, శాంతి-సౌహార్ద వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో

I.P No; 20/2025

బిట్వీన్:

తొర్లకొండ రమణయ్య ...పిటిషనర్

V/S

1) కాసరగడ్డ శ్రీను
2) కాసరగడ్డ చిన్న వీరాంజి
3) కొల్లి అప్పారావు
4) కాసరగడ్డ కొండలు
5) తొర్లకొండ అక్కమ్మ
6) కొండపురెడ్డి లాలయ్య
7) దమ్మాలపాటి పెద్ద బేరాచారి
8) కొండపురెడ్డి గాలిరెడ్డి
9) కాట్ల కొండలు
10) రావూరి నరసింహారావు
11) బొంకూరి దుర్గయ్య
12) బాదాపురం సురేష్
13) చిరుకొండ భూలక్ష్మి
14) సిరికొండ కిట్టయ్య
15) పుచ్చకాయల నాగమ్మ
16) యర్రా పుల్లయ్య
17) పారెం బోడెయ్య
18) పారెం లక్ష్మీనరస
19) రాచపల్లి రాంబాబు
20) ఉన్నగిరి వీరయ్య
21) ఉన్నగిరి నారాయణమ్మ
22) యేగిశెట్టి శ్రీను
23) యేగిశెట్టి బుజ్జి
24) తొర్లకుండ రామయ్య
25) కొడెమల సుబ్బారావు
26) గంగారం మస్తానమ్మ
27) గడ్డం మస్తాన్
28) పాకాల శ్రీను
29) పాలడుగు శివయ్య
30) మూరబోయిన పిచ్చమ్మ
31) మాదాలపు చెంచయ్య ...రెస్పాండెంట్లు

పై నెంబరు ఐపి దావాలో పిటిషనరు ఇందలి రెస్పాండెంట్లు పై ఐపి దాఖలు చేసి సదరు పిటిషనర్ ను Insolvencyగా డిక్లేర్ చేయమని కోరివున్నాడు. సదరు ఐపిలో చూపబడిన రెస్పాండెంట్లు గాక ఇంకా ఇతరులు ఎవరికి అయిన ఐపి దావా విషయం తెలిసి ఎటువంటి ఆక్షేపణలు వున్నయెడల పైకోర్టు వారి ఎదుట ది. 4-09-2025 వ తేదిన ఉదయం 10:30 ని॥ లకు మీరు స్వయంగా కానీ మీ న్యాయవాది ద్వారా కానీ హాజరు కాబడి మీకు గల ఆక్షేపణలను తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

కోర్టువారి ఉత్తర్వులతో
వాయిదా ది.4-09-2025

ఇట్లు.
డి.బుజ్జిబాబు, సిహెచ్ బ్రహ్మం,
న్యాయవాదులు నరసరావుపేట.

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టులో నరసరావుపేట.

EA No.51/24, EP. No. 19/2023,
OS No.106/1985

Between;

1) సయ్యద్ లాల్ సాహెబ్ (died) మరియు 12 మంది ఇతరులు ...Petitionrs/DHRs.

V/S

1) అర్వపల్లి కృష్ణమూర్తి (died) మరియు ఇతరులు ....Respondents/J.DRS

9th Respondent/JDR No.9

అర్వపల్లి మధురిమ, తండ్రి : లేట్ ఎ.కృష్ణమూర్తి, నివాసం : ఫ్లాట్ నెం.508, సాయిబాబా గుడి రోడ్డు, అర్బన్ పోలీస్టేషన్ దగ్గర, చిలకలూరిపేట టౌన్ (మండలం), పల్నాడుజిల్లా.

పై EP లో పై DHRS 11,12,13 వారు పై కోర్టులో E.P దాఖలు చేయగా ఇందలి 9వ J.D.R కు అనేక పర్యాయములు నోటిసులు పంపించినను సర్వ్ కానందున శ్రీ కోర్టు వారు 9వ J.D.R కు ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ వేయడమైనది. ది.29-08-2025 కు వాయిదా ఉన్నది.కావున సదరు వాయిదా తేదీన ఉదయం 10.30 ని.లకు 9వ J.D.R పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల 9వ J.D.R యొక్క పరోక్షమున కేసు తీర్మానించబడును.

వాయిదా ది. 29/8/2025

ఇట్లు
యం.ఆరోగ్యం చౌదరి,
యం.శ్రీనివాసరావు,
కె.వి.సుబ్రహ్మణ్యం,
న్యాయవాదులు, నరసరావుపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలు

OS NO 853/2024

Between:

Velidi srinivasarao ...Plaintiff

Vs

Potluri Venkata Raja Sekhar ...Defendant

Notice

TO

Potluri Venkata Raja Sekhar,
S/o. Venkata subbaiah, Govt Employee
R/o. D.NO 22-31-392, kammapalem,
Ongole (PO) Prakasam district
Now working at state special Circle, ground floor,O/O Chief Commissioner of State Tax,Vijaya Elite building, Kunchanapalli (V) Tadepalli (m)
Guntur district 522501

పై నెంబర్ గల కేసును ప్లెయింటిఫ్ ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం మీ మీద కేసు దాఖలు చేయగా మీకు నోటీసు నిమిత్తం కోర్టు ద్వారాను పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పంపిననూ, మీరు నోటీసు తీసుకొనక కాలయాపన చేయుచుండుట చేత కోర్టు వారు పేపర్ ప్రకటన ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు కావున మీరు తేది 19.09.2025 న ఉదయం 10.30 నిమిషాలకి పై కోర్టు వారు ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ లాయరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు లేని యెడల మీ పరోక్షముందు విచారించి తీర్మానించబడును ఇందు మూలముగా తెలియజేయడ మైనది

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
వేముల వెంకట పవన్ కుమార్
గునుపూడి లలిత
Cell No- 9885384348
అడ్వకేట్స్, జిల్లా కోర్టు ఎదురు ఒంగోలు

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: TENALI ::
E.P. 89 OF 2019
O.S. 473 OF 2014

Between:

1. Habbeba Khatun Bibi(D.Hr) (died) And others ..... Petitioners

And

1. Pattan Mahaboob Bi.(J.Dr.2) And others .... Respondents

To

Pattan Khadar Ali Khan, s/o late Abdulla Khan, aged about 34 years, Muslim, Private employee and r/o Hindumuslim Road, Islampet, Tenali, Guntur District.

Please take notice that E.P.89/2019. The matter stands for appearance in person or through advocate at 10.30am on 08-09-2025 before the Hon'ble Court failing which the matter will be decided as ex-parte.

K.Geetha Madhavi
Advocate
Dr.No.1-8-2, Pulipakavari Street
Nazerpet, Tenali-522201
Ph:9490343121

<u>వేలం ప్రకటన</u>

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్‌లో

E.P. 20/22 in O.S. 2/2020

Between:-

తవ్వా సురేష్ కుమార్ ...D.Hr./పిటిషనరు

V/s

రాయనీడి సాంబ శివ ప్రసాద్ ...J.Dr./రెస్పోండెంట్

పై నెంబర్ అమలు పిటిషను లో ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తులను పై కోర్ట్ వారు బహిరంగ వేలము ద్వారా విక్రయించుటకు ఉత్తరువులు ఇచ్చి, పై కోర్ట్ లో ది 15.09.2025 తేదీన ఉదయం గం.10.30. లగయాత్తు బహిరంగ వేలం వేయబడునని, ఇందుమూలముగా తెలియజే యుటమైనది. కావున వేలం పాటలో పాల్గొను దలచిన పాటదారులు హాజరు అయి పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్ :-

<u>Item No.1.</u>

Prakasam District Chirala S.R.O. - Karamchedu Mandal - Karamchedu GramaPanchayat - Karamchedu village -Survey No. 666/2- an extent of Ac.1.51 cents-agriculture wet land - as bonded by

East :- Land of Daggubati Raghavaiah.
South:- Land of Jagarlamudi Mohanarao. nannapaneni koteswararao
West:- Land of Rayaneedi Seetharamaiah
North:- Donka.
D.Hr. Value Rs.3,00,000/-
Ameena value. Rs. 22,65,000/-

<u>Item No.2.</u>

Prakasam District Chirala S.R.O. Karamchedu Mandal-Karamchedu GramaPanchayat - Karamchedu village - Survey No's.. 40/2 an extent of Ac.6.05.1/2 cents
Agriculture wet landas bonded by

East:- Land of Donka & Lift kalva.
South:- Land of Rayaneedi Seetharamaiah
West:- Jagarlamudu Subbanna, Sumanth, Perni Venkateswarulu.
North:- Donka.
D.Hr. Value Rs.6,00,000/-
Ameena value. Rs.90,82,500/-

<u>Item No.3.</u>

Guntur District Peddakakani Sub.dist - Venigandla village Venigandla Gram Panchayat Area Venigandla village - Survey No.365/2B VGT VUDA Vijayawada draft lay out file No.E1/158/97 Plan -Plots No.627 and 627A vacant site an extent of 510 Square Yards [426.42 sq. meters] as bounded by:

East:- No.626,626A plots.. 76.06 feet.
South:- No.628 plot. 60.00 feet.
West:- 33 feet width road left by vendors 70.00 feet.
North.- 33 feet width road. 60.00feet.
D.Hr. Value Rs.2,00,000/-
Ameena value. Rs.25,50,000/-

వేలం తేది: 15.09.2025
ఫర్దర్ హియరింగ్: 22.09.2025

// కోర్ట్ వారి ఉత్తరువులమేరకు //

పర్చూరు.
ది.18.08.2025

ఇట్లు
పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి
D.Hr. తరపు అడ్వకేటు

సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీవో, ఈవోపీఆర్డీ

విధులకు సచివాలయ ఉద్యోగులు డుమ్మా

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని గారపాడులోని సచివాలయ ఉద్యోగులు విధులకు డుమ్మా కొట్టారు గురువారం ఎంపీడీవో సోమ యాజులు, ఈవోపీఆర్డి శరత్ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సమయంలో వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్ మాత్రమే ఉన్నారు. మిగిలిన వారు ఎవరూ విధుల్లో లేరు. మండల అధికారుల నుంచి సెలవు కూడా తీసుకోలేదని వారు తెలిపారు. అందుబాటులో ఉన్న సిబ్బందిని అడుగగా సొంత పనులపై వెళ్లారని తెలిపారు. రోజువారి మూమెంట్ రిజిస్టర్లో కూడా ఎటువంటి నమోదు లేదు. డ్యూటీకి హాజరైనట్లు సంత కం చేసే రిజిస్టర్ కూడా అందుబాటులో లేదన్నారు. వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. హుస్సేనగరం సచివా లయంలో సిబ్బంది ఉన్నారు గాని. వారు కేటాయించిన పనులు చేయటంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలు సకాలంలో పూర్తి చేయాలని కోరారు.

సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీల నిరసనలు

పిడుగురాళ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అంగన్వాడి వర్కర్స్. హెల్పర్స్ రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం పట్ట ణంలో నల్ల చీరలు, కండువాలు ధరించి బ్లాక్ డే కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు సెంటర్ నుండి హైలాండ్ సెంటర్ వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ హాజర, డి.శాంతమని మాట్లాడుతూ అంగన్వాడీలకు గుదిబండగా మారిన ఎఫ్ఆర్ ఎస్‌యాప్‌ను రద్దు చేయాలని, అన్ని యాప్ల కలిసి ఒకే యాప్‌గా నిర్వహించాలని, పనిచేయని ఫోన్లను వెనక్కి తీసు కొని 5జి సిమ్ముతో ట్యాబులు, నాణ్యమైన ఫోన్లు వెంటనే ఇవ్వాలని అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలని, ఎటువంటి నిబంధన లేకుండా సంక్షేమ పథకాల అమలు చేయాలని, సామాజిక సామాజిక పెన్షన్ పంపిణీ డ్యూటీ నుండి అంగన్వాడీల మినహాయించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని వెంటనే అమలు చేయాలని, గత ప్రభుత్వంలో 42 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీల ను వెంటనే అమలు చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం అమలు చేయాలనే డిమాండ్లను వెంటనే అమలు చేయాలని అంగన్వాడీలు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, అంగన్వాడీలు జయశ్రీ, శాంతి కుమారి, నాగమణి, శైలజ బుజ్జి, భూలక్ష్మి, వరలక్ష్మి, పిలోమణి చౌడేశ్వరి, హేమేలమ్మ దుర్గ పాల్గొన్నారు.

ఈపూరు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట

ప్రజాశక్తి-ఈపూరు

సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక ఐసిడిఎస్ ప్రాజె క్టు కార్యాలయం ముందు నల్ల చీరలతో అంగన్వాడి కార్య కర్తలు గురువారం నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, గ్రాట్యూటి ఇవ్వాలని, యాప్స్ సమస్య పరిష్కరించాలని, జీతాలు పెంచాలని, మినీ కేంద్రా లను మెయిన్ కేంద్రాలుగా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెఎస్ఎల్ఆర్‌కుమారి, ఎన్.రాజేశ్వరి, జి.ఆది లక్ష్మి, వెంకటరమణ పాల్గొన్నారు.

నాదెండ్లలో కార్యాలయానికి వినతిపత్రం అంటిస్తూ...

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పని చేయని ఫోన్‌లు అధికారులకు అప్పగిస్తే తిరిగి అదే ఫోన్లు వెనక్కు తీసుకుని పని చేయాలని సూపర్ వైజర్లు, అంగన్వాడీలను వేధింపులకు గురి చేయడం పట్ల సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజ నేయులు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐ టియు) ఆధ్వర్యంలో గురువారం పిడి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కెపి మెటిల్డాదేవి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి శివకుమారి, యూనియన్ నాయకులు నిర్మల, మాధవి, విజయలక్ష్మి, సాయి కుమారి, కవిత, అంగన్వాడీలు పాల్గొన్నారు.

అమరావతిలో వినతి పత్రం అందజేస్తూ...

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ పనిచేయని ఫోనులు సిడిపిఓ ఆఫీసులో ఇచ్చినా నేటికీ ప్రభుత్వం కొత్త ఫోన్లు మంజూరు చేయలేదని అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు పెంపుదల చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం 13 నెలలుగా వస్తున్నా పెంచలేదని అన్నారు. అనంతరం సమస్యలు పరిష్కకరించాలని కోరు తూ తహశీల్దార్ డానియల్‌కి వినతిపత్రం అంద జేశారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

నాదెళ్ల సిడిపిఓ ఆఫీస్ వద్ద అంగనవాడి టీచర్లు ఆయాలు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలియజేశారు కార్యక్రమంలో సిఐటియు నాయకులు పేరు బయిన వెంకటేశ్వర్లు కార్యదర్శి జి సావిత్రి కల్పన రాసి సుధారాణి జోస్వి అమీనాభి కోమలి తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో సిడిపిఒకు వినతిపత్రం అందజేస్తున్న ఎ.వి.ఎన్.కుమారి, షేక్ హుస్సేన్, పెదకాకానిలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి నేతాజీ కొల్లిపర తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న సిఐటియు జిల్లా నాయకులు భవనారాయణ, అంగన్‌వాడీలు, తాడేపల్లిలో తహశీల్దార్ డి.సీతారామయ్యకు వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీల నిరసనల హోరు

ప్రజాశక్తి - తెనాలిరూరల్

స్వల్ప వేతనాలతో సతమతమవుతున్న అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించడం అన్యాయమని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ.వి.ఎన్.కుమారి అన్నారు. తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలంటూ సిఐటియు తెనాలి ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె చెప్పారు. సిడిపిఓ విజయ గౌరికి గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఎ.వి.ఎన్.కుమారి మాట్లాడుతూ అంగన్‌వాడీలను ఆన్‌లైన్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపడం కారణంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దూరమవుతున్నా యన్నారు. కార్యక్రమంలో సిఐటియు తెనాలి కమిటీ నాయకులు షేక్ హుస్సేన్‌వలి, నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్, కె.రంగపుష్ప, కె.రాధిక, రాజకుమారి, రామలక్ష్మి, షేక్ మున్ని, షేక్ వహిదా, సిహెచ్ శివకుమారి, కె.మాధవి, డి.కళ్యాణి, ఎం.సుజాత, వై.నాగ మల్లేశ్వరి, కె.లక్ష్మి, ఎ.రమాదేవి, త్రివేణి, ఆలీషా బేగం, కె.జ్యోతి, బి.సునీత, షేక్ రజియా పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో పెదకాకాని తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేపట్టారు. కె.రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి, సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వ విధానాల వల్ల తీవ్రంగా నష్టపోతు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ సిఐటియు నాయకులు కె.పావని, జి.సీత, ఎస్.ఇందువాణి, డి.అమరజ్యోతి, టి.వరకుమారి, ఎం.డి రుక్సానా బేగం, పి.కనకవల్లి, పి.అంజనాదేవి, కె.రాజ్యలక్ష్మి, బి.బాబురావు, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

అంగన్వాడీల జీతాలు మెనూ ఛార్జీలు పెంపుదల చేయలేదని, ఇచ్చిన జీవోలను వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం.భావనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.సీతమ్మ, జె.శ్రీలక్ష్మి, కె.లలిత, కె.స్వర్ణలయ, షేక్ సునీల, వై.పున్నమ్మ, కె.నాగలక్ష్మి, ఎం.వసంత కుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు అంగన్‌వాడీలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి పట్టణ నాయకులు వేముల దుర్గారావు మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ డి.సీతారామయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు కమల, శోభారాణి, లీల, భాగ్యలక్ష్మి, మాధురి, సిఐటియు నాయకులు కె.బాబురావు, ఎన్.దుర్గారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

సమస్యలు పరిష్కరించాలని స్థానిక సిడిపిఓ ఆఫీస్‌లో సూపర్వైజర్‌కు అంగన్‌వాడీలు అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, నక్షత్రం కోటేశ్వరి, విజయశ్రీ మీరాభి, రజిని నాగలక్ష్మి సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు మాట్లాడుతూ అంగన్ వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం అంగన్ వాడీలతో కలిసి తహశీల్దార్ హరిబాబుకు వినతిపత్రం అందజేశారు.

ప్రజాశక్తి - తాడికొండ

తాడికొండ పోలీస్ స్టేషన్ వద్ద అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ మానవహారం నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఉప తహశీల్దార్ నిర్మల కృష్ణ వినతి పత్రం అందించారు. అక్రమంగా సస్పెన్షన్‌కు గురైన లాం గ్రామం అంగన్వాడీ వర్కర్ టి. సామ్రాజ్యం పూర్తి జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్‌రావు, రైతు సంఘం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల ఉపాధ్యక్షులు జెట్టి బాలరాజు, పి.జయ, విజయలక్ష్మి, అంగనవాడి వర్కర్స్ మాట్లాడారు. కార్యక్రమంలో వెంకటేశ్వరమ్మ, నాగమణి, సునీత మీనారాజ్ కుమారి, రమణమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు

స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అనంతరం మానవహారం నిర్మించారు. తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు శివ పార్వతి, కార్యదర్శి ధనలక్ష్మి, నాయకులు దొప్పలపూడి రమేష్‌బాబు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకురాలు శ్రీదేవి, రమాదేవి, మేరీ ఉన్ని, పుష్ప పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

ప్రజాసంఘాల నాయకులు బొట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో తహశీల్దార్ జి. రాఘవరావు అంగన్‌వాడీలు వినతి పత్రం ఇచ్చారు. మేడికొండూరు మండల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి తహశీల్దార్ రాఘవరావుకి పలు రకాల సమస్యలతో వినతి పత్రం మండల అంగన్‌వాడీ యూనియన్ సహాయ కార్యదర్శి పార్వతి అందజేశారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అంగన్‌వాడీలు గురువారం వినతిపత్రం అందజేశారు. తొలుత సిఐటియు కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. పొన్నూరు ప్రాజెక్ట్ కార్యదర్శి రత్న మంజుల, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, అంగన్వాడీ యూనియన్ మండల కార్యదర్శి రాధా, శేష కుమారి, దయమ్మ, తిరుపతమ్మ, సుప్రియ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురంలో సిడిపిఓకి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు, తుళ్లూరులో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు, తాడికొండ, మేడికొండూరులో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి గ్రామం ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఇంట్రెప్రెనేర్షిప్ డెవలప్ మెంట్ సెల్ ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిలింగ్ అధ్వర్యం లో గురువారం ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్, క్విజ్ , ఎస్సే రైటింగ్ కాంపిటీషన్‌ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. కార్య క్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్రీ షేక్. కరీమ్ మొహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్. మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ షేక్. నజీమా మాట్లాడారు. వివిధ పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం సత్కరించారు.

బీసీలకు రక్షణ చట్టం అమలు చేయండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకు రావాలని ఏపీ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్, జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. నరసరావుపేటలోని ప్రైవేట్ హోటల్‌లో గురువారం బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం జరి గింది. క్రాంతికుమార్ మాట్లాడుతూ బిసిలపై రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్నాయన్నారు. సంఘం రాష్ట్ర బిసి అధి కార ప్రతినిధి బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ ఎన్నికల వాగ్దా నం మేరకు బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలన్నారు. పట్టణ అధ్యక్షులు కె. బాలాజీ, యువజన అధ్యక్షులు ఎస్. విశ్వేశ్వరరావు, శేఖర్, బివివి రాజశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ అందజేత

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక సుగాలి కాలనీలోని బ్రిలియంట్ స్కూల్‌లోని ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సరస్వతీ పథకం కింద వాసవీ క్లబ్ (768) చిలకలూరిపేట తరపున రూ.13వేలు మెరిట్ స్కాలర్షిప్ అందజేసినట్లు క్లబ్ అధ్యక్షులు అయితా వెంకటప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. స్కూల్‌డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవీక్లబ్ వారు తమ స్కూలు విద్యార్థులకు అందిస్తున్న సహాయ సహకారా లను కొనియాడారు. స్కూల్ ప్రిన్సిపల్ సాయికృష్ణ, స్కూలు అధ్యాపక, అధ్యా పకేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, క్లబ్ కార్యదర్శి కొత్తమాసు పూర్ణచంద్రరావు, ట్రెజరర్ శనగపల్లి వెంకటేశ్వర రావు, సభ్యులు అన్నా కోటేశ్వరరావు, కొత్తమాసు జగన్మోహ న్రావు, పొట్టిసుబ్బారావు, ఓబులశెట్టి మల్లికార్జున రావు, మారం చిన్న నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వృత్తి విద్య కోర్సులకు శిక్షణ

ప్రజాశక్తి-ఈపూరు

విద్యార్థులకు విద్యతోపాటు వృత్తి విద్య కోర్సులలో నైపుణ్యం పెంచేలా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు పల్నాడు జిల్లా సమగ్ర శిక్ష జిసిడిఓ డి.రేవతి తెలిపారు.స్థానిక కేజీబీవీ పాఠశాలను గురువారం ఆమె సందర్శించారు. మధ్యాహ్నం భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీలో విద్యార్థినిల సామర్థ్యాలను పరిశీలించారు. ఏపీ మోడల్ స్కూల్‌లో అపారల్, ఎలక్ట్రానిక్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నా మన్నారు. అనంతరం కేజీబీవీ ఉపాధ్యాయినిలతో సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలపై ఎంఇఒకు వినతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నూతనంగా ఎంఈఓ బాధ్యతలు చేపట్టిన బి.సత్య నారాయణ సింగ్‌ని చిలకలూరిపేట మండల, పట్టణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు గురువారం కలిసి శాలువా తో అభినందనలు తెలియచేశారు.ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. మున్సిపల్, మండల పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఎస్ఆర్లు సర్వీస్ రిజిస్టర్లు అప్డేట్ చేయాలని ఉపాధ్యాయుల ఎరియర్ బిల్స్ సరెండర్ లీవ్ బిల్స్ ఏపీ బిల్స్ త్వరగా మంజూరు చేయాలని కోరారు. మండల విద్యా శాఖ అధికారి స్పందిస్తూ తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి వడ్లన జయప్రకాష్ ఎస్టీయూ చిలకలూరిపేట మండల ప్రధాన కార్య దర్శి షేక్ మస్తాన్వలి, రిటైర్డ్ ఉపాధ్యాయులు, బిఎస్సి అజయ్ బాబు, ఎస్టీయూ రాష్ట్రడైరీకన్వీనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వికలాంగులకు పర్సంటేజీల షాక్

450 మందికి పింఛన్లు తొలగింపు

వృద్ధ వికలాంగులకు వృద్ధాప్య పింఛనుకు గ్రీన్‌సిగ్నల్

పింఛను రద్దు అన్యాయమని ఆవేదన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కూటమి ప్రభుత్వం పింఛన్ల సొమ్ము పెంచినట్లే పెంచి.. పర్సంటేజీల షాక్‌తో వికలాంగుల పింఛన్లను తొల గించింది. కూటమి వచ్చీ రాగానే కొత్త పంథాకు తెరదీసి, వికలాంగులంతా మరోసారి వైద్యుల వద్దకు వెళ్లి వికలాంగ శాతం ఎంత ఉందో ధృవీకరించి పర్సంటేజీతో సర్టిఫికెట్‌ను తీసుకు రావాలని కొత్త నిబంధనను ప్రవేశ పెట్టింది. దీంతో గత 20 ఏళ్లుగా పింఛను తీసుకుంటున్న వికలాంగులు ఒక్క సారిగా సదరం సర్టిఫికెట్లు కోసం సచివాలయాలు, ఆస్పత్రు లకి పరుగులు పెట్టారు. ఇక్కడే అసలు కథ మొదలైంది. ప్రభుత్వం చెప్పిన విధంగా కోతకు సిద్ధంగా ఉన్న వైద్యులు ప్రతి ఒక్క వికలాంగుడికీ వైకల్య శాతం తగ్గించి ధృవపత్రాలు ఇచ్చారు. ఇప్పుడు వైకల్యం శాతం 40 కంటే తగ్గిందంటూ చాలా మంది పింఛన్లను తొలగిస్తుండడంతో విక లాంగులు లబోదిబో మంటున్నారు.

పట్టణలో స్థాయిలో వైకల్యం శాతం తగ్గిం దన్న నెపంతో సుమారు 970 (పట్టణంలో మొత్తం 450 మందిని అనర్హులుగా చేసి ఇందు లో 28 మందిని వికలాంగుల నుంచి వృద్ధాప్య పింఛన్‌కి మార్చారు) మిగిలిన మండల స్థాయి పింఛన్లు మొత్తం తొలగించారు. సెప్టెంబరులో వీరికి పింఛన్లు ఇవ్వ మని ఇప్పటికే సచివాలయాల ద్వారా నోటీసులు ఇవ్వడంతో లబోదిబో మంటున్నారు. అయితే వికలాంగత్వం 40శాతం కంటే తక్కువ ఉండి 60 ఏళ్ల దాటిన వారికి వృద్ధాప్య పింఛను కింద రూ.4వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సచివాలయం సిబ్బంది చెబుతున్నట్లు సమా చారం. అప్పుడు అర్హులు.. ఇప్పుడు అనర్హులా? 2006 లో అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో రూ.200 పింఛను తీసుకున్న వికలాంగులు అప్పుడు అర్హత ఉందనీ, ఇప్పుడు లేదని చెప్పడం అన్యాయ మంటున్నారు. అప్పుడు, ఇప్పుడూ పరీక్షించింది వైద్యులే. కేవలం ప్రభుత్వం పింఛన్లు సొమ్ము పెంచిది కాబట్టి పెన్షనర్ల సంఖ్యను తగ్గించు కునేందుకు వైద్యులకు సూచనలు ఇచ్చి పింఛన్లలో కోత విధిస్తోందని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం చిలకలూరి పేట మండల పంచాయతీలో 450 పింఛన్లను తొలగిస్తు న్నట్లు ఇప్పటికే నోటీసులు పంపించారు. నిరుపేద కుటుం బానికి చెందిన నేను రూ.200లు ఇచ్చినప్పటి నుంచి పింఛను తీసుకుంటున్నాను. అప్పుడు అర్హత ఉండే నాకు ఇప్పుడు ఎందుకు లేదని ఓ వికలాంగుడు తీవ్రబాధను వ్యక్తం చేస్తున్నారు. అంగ వైకల్యం వల్ల నేను ఏ పనీ చేయ లేను. నాకు పింఛను తొలగించడం అన్యాయం. దయ ఉంచి పింఛను ఇప్పించాలని పట్టణ కమిషనర్, ఎంపిడిఓ ను కోరారు. స్పందించిన అధికారులు ఎవరూ ఆందోళన చెంద వద్దనీ, నోటీసులు అందుకున్న వికలాంగులందరూ సచివాలయాల్లో తిరిగి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

వైసిపి పాలనలో కుంటుపడిన రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే

రూ.1.25 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగ న్మోహన్ రెడ్డి విధానాలతో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. గురు వారం పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. పలు అభి వృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, పరిశీల నలు చేశారు. రూ.1.25 కోట్ల వ్యయంతో నిర్మించిన కల్వర్టు లు, సైడ్ కాలవలు, డ్రైనేజీ వ్యవస్థలు, పైప్‌లైన్ లీకేజీల సమస్యల పరిష్కారానికి సంబంధించిన పనులను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసరావు పేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు చేయలేదని ఆరోపిం చారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్ర బాబు సంక్షేమం, అభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నారన్నారు. ప్రజలకు మంచినీటి అంతరాయం కలగకుండా ఉండేందుకు మంచినీటి పైపు లైన్లు, చెరువు లకు మరమ్మత్తులు చేయించామన్నారు. 31వ వార్డు సింధు స్కూల్ వద్ద రూ.33లక్షలతో నిర్మించిన కల్వర్టును, కెఎస్ఆర్ కళ్యాణ మండపం వద్ద నిర్మించిన డ్రైనేజీ పనులను ప్రారం భించారు. శిశు మందిరం పక్కన రోడ్డు, కాలువలకు శంకు స్థాపన చేశారు. మిట్ట బజార్ ఎదురుగా డ్రైనేజీ లీకేజీని ఎమ్మెల్యే పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. అనంతరం శివ సంజీ వయ్య కాలనీలో సమాధుల తోట అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, కూటమి నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

675 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి - అమరావతి

అమరావతిలోని గురుకుల పాఠశాలలో 675 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆప్తాలమిక్ అధికారి డివిడి శివరామ సుబ్బారావు తెలిపారు. వారిలో 17 మందికిఉచిత కంటి అద్దాల కొరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారులకు సిఫార్సు చేసినట్లు తెలిపారు. ఎంపిహెచ్ ఈఓ లక్ష్మి మనో హర్, హెచ్ఎస్‌జె సామ్రా జ్యం, ఆరోగ్యకార్యకర్త మాధు రి, ఆశా కార్యకర్తలు గురు కుల పాఠశాల ప్రిన్సిపల్ కె ప్రమీల, సిబ్బంది పాల్గొన్నారు.

కంటి పరీక్ష చేస్తున్న వైద్యులు

ఎయిడ్స్ నివారణ, నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, క్యాంప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వ ర్యంలో స్థానిక ఏఎంజి హైస్కూల్‌లో గురువారం ఐఈసి ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్ హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులు, క్షయ, డ్రగ్స్, మాదకద్రవ్యాలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏరియా హాస్పిటల్ ఐసి టిసి కౌన్సిలర్ కే.హనుమంత్‌రావు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి ఎయిడ్స్, సుఖ వ్యాధులు, చికిత్స గూర్చి తెలియచేసారు. కండోమ్ ఉపయోగం, హెచ్ఐవి, ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏఆర్‌టి మందులు, ఏపిఎస్ఏసిఎస్. యాప్ టోల్‌ఫ్రీ నెంబర్ 1097 పై అవగాహన కల్పించారు. ఏఎంజి. ప్రిన్సిపాల్ కే.కృపా దానం మాట్లాడుతూ చెడు వ్యాసనాలు డ్రగ్స్, మాదక ద్రవ్యాల అలవాటుకు స్వస్తి చెప్పి మంచి మార్గంలో నడ వాలని తెలియచేశారు. స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కె.పవన్‌కళ్యాణ్, ఎంఈ. ఏ. శివ, ఏఎన్ఎం ఊహ, ఓఆర్. డబ్ల్యు రంగయ్య, ఏఎంజి. ఉద్యో గులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ని నిషేదిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..

ప్రజాశక్తి - అమరావతి

ప్లాస్టిక్ని నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడు దాం.. క్యారీ బ్యాగులను వదిలేద్దాం - గుడ్డ సంచులను వినియోగిద్దామని స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కొర్లకుంట వెంకట సుబ్బారావు అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని జనచైతన్య సమితి నైపుణ్యాభి వృద్ధి మహిళ ఉచిత శిక్షణ కేంద్రంలో గురువారం జన చైతన్య సమితి కుట్టించిన గుడ్డ సంచులను సుబ్బారావు ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రమాదం ఉందని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిం చేందుకు జనచైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణ కోసం క్లాత్ బ్యాగులను కుట్టించి ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. కార్య క్రమంలో జనచైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, ప్రతినిధులు బెజ్జం నాగేశ్వరరావు, వంశి, శ్రీని వాసరావు ఉన్నారు.

విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి -రెంటచింతల

విద్యుత్‌శాఖ విజిలెన్స్ అధికారులు గురువారం మండల కేంద్రమైన రెంటచింతలతో పాటు పలు గ్రామాల్లో గృహ వినియోగ దారులపై మెరుపు దాడి నిర్వహించి అక్రమంగా విద్యుత్తును వాడుకుంటున్న వారిపై రూ.2.94 లక్షల అపరాధ రుసుము విధించినట్లు విద్యుత్ ఈఈలు సిహెచ్. వెంకటేశ్వర్రావు నూతలపాటి సింగయ్య తెలిపారు. విద్యుత్ చౌర్యం, అదనపుల్లోడు వాడకం కంటే తక్కువ బిల్లు ఇవ్వబడిన రెండు సర్వీసులను గుర్తించి రూ.2.94లక్షలు అపరాధ రుసుము విధించామన్నారు. తనిఖీల్లో 55 బృం దాల్లో 165 మంది సిబ్బంది పాల్గొన్నారు. దాడుల్లో డీఈఈ కె.రవికుమార్, మల్లికార్జున ప్రసాదు, శ్రీనివాస రావు, వీరేశ్వరరావు, ఏఈ మస్తాన్‌వలి, కోటేశ్వరరావు, సతీష్ కుమార్, శంకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

రేపు విజయోత్సవ సభ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15వ తేదీన అమలు చేసిన సందర్భంగా చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈనెల 23వ తేదీ సాయంత్రం 3 గంటలకు సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ లో విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు టిడిపి కార్య నిర్వా హక కార్యదర్శి భీమనేని వందనాదేవి తెలిపారు. కార్యక్రమానికి నియోజక వర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారా యణ, హాజరవుతారన్నారు.కార్యక్రమంలో సత్తెనపల్లి నియో జక వర్గ టిడిపిమహిళా అధ్యక్షురాలు తోట అంబిక, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు మన్నవ శారద దేవి, గొర్రెపాటి సుశీల, కొట్టరు శ్రావణి, బోడెంపూడి రాజేశ్వరి పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డు చైర్మన్‌గా కరిముల్లా

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరి పేట మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని టీడీపీ సీనియర్ నాయకుడు షేక్ కరిముల్లాకు కేటాయిం చటం పట్ల జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండీ హనీఫ్ హర్షం ప్రకటించారు. ముస్లింల పట్ల ఆదరణ చూపిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 24వ తేదీ మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా ప్రమాణస్వీకారం చేస్తున్న కార్యక్రమానికి వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయా లని పిలుపు నిచ్చారు.

మండపాలకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసే వినాయక మండ పాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సత్తెన పల్లి రూరల్ సిఐ ఎంవీ సుబ్బారావు ఉత్సవ నిర్వాహకులకు సూచించారు. సత్తెనపల్లి రూరల్ స్టేషన్‌లో గురువారం విలేకరులతో మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు ganeshustav.net వెబ్‌సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్‌లైన్‌లో అనుమతులు పొందాలనీ, ఇందుకు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. దర ఖాస్తు చేసుకున్నాక సంబంధిత పోలీస్ అధికారి మండప స్థలాన్ని తనిఖీ చేసి, నిబంధనల ప్రకారం ఉంటే క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని జారీ చేస్తారన్నారు.

వరద ప్రభావిత ప్రాంతమైన అన్నవరపులకు గ్రామానికి పడవ ద్వారా వెళు తున్నతహశీల్దార్ సిద్ధార్థ సిఐటియు జిల్లా నాయకులు

లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహశీల్దార్

ప్రజాశక్తి - కొల్లిపర

కఅష్ణానది వరద పెరిగే అవకాశం ఉన్నది కావున కఅష్ణా పరివాహ ప్రాంత ప్రజలు లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ సిద్ధార్థ అన్నారు గురువారం సిఐటియు జిల్లా నాయకులు భవనారాయణ రైతు సంఘం నాయకులు మొలక శివ సాంబిరెడ్డి తో కలిసి అన్నవరపు లంక గ్రామానికి వెళ్లారు ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రవాహం ఏడు లక్షలు వరకుఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నా రన్నారు లంక గ్రామాల ప్రజలను వరద నుండి అప్రమత్తం చేసేందుకు తహశీల్దార్‌లతో ప్రజలతో అధికారులతో మాట్లాడారు అధికారులు వరద పరిస్థితిని అంచనా వేస్తూ అవసరం అయితే గ్రామస్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు

ఐడిబిఐ బ్యాంకు వాళ్లు అందించిన ఫర్నీచర్

కఠెవరం జడ్పీ పాఠశాలకు ఐడిబిఐ బ్యాంక్ వితరణ

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ గ్రామం కఠెవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్ ను పట్టణానికి చెందిన ఐడిబిఐ బ్యాంక్ సిబ్బంది గురువారం అందించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు రూ.లక్ష విలువైన 5 బీరువాలు, 25 కుర్చీలు, 5 క్లాస్ రూమ్ టేబుల్స్, ఒక రివాల్వింగ్ చైర్ ను బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు టి శ్రీధర్ మాట్లాడుతూ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఐడిబిఐ బ్యాంక్ పాఠశాల అభివఅద్ధికి సహకారాన్ని అందించిందని, ఈ సందర్భంగా బ్యాంకు అధికారులకు ఆయన కఅతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో తెనాలి కొత్తపేట బ్రాంచ్ మేనేజర్ శ్రీరంగం శ్రీకాంత్, విజయవాడ పోరంకి బ్రాంచ్ మేనేజర్ వై జీవన్, బి.నరేందర్, ఉపాధ్యాయ బఅందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి అవాస్తవాల ప్రచారం : టిడిపి

ప్రజాశక్తి - పెదకాకాని

తమ ప్రభుత్వంలో జరుగుతున్న అభివఅద్ధిని చూడలేక వైకాపా నాయకులు అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మండల కేంద్రమైన పెదకాకానిలోని గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాకిరెడ్డి జయరామిరెడ్డి,విన్నుకోట పూర్ణ శంకరరావు మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల వలన మండలంలోని కొన్ని గ్రామాలు ముంపుకు గురైన మాట వాస్తవమేనని వెంటనే స్పందించిన స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అధికారులను ముంపుకు గురైన గ్రామాలకు పంపించి త్వరితగతిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పంట కోల్పోయిన రైతులను గుర్తించి ఆర్థిక సాయం చేయడానికి మార్గదర్శకాలు రూపొందించవలసిందిగా అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో జరిగిన అభివఅద్ధికి ప్రస్తుతం ఈ 14 నెలల కాలంలో జరిగిన అభివఅద్ధికి చర్చకు సిద్ధమంటే మీడియా సమక్షంలో మేము సిద్ధంగా ఉన్నాం అన్నారు.అంతేగాని పబ్లిసిటీ కోసం మా ఎమ్మెల్యే నరేంద్ర మీద అవాకులు చవాకులు పేలితే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో టి.శ్రీనివాసరావు, తిరుమల్ రెడ్డి,మోపర్తి శ్రీనివాసరావు,షేక్ అజీజ్, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో ఆకస్మికతనిఖీ

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలు మండలంలో ఎరువుల దుకాణాల్ని శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి ఇక నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారని ఎం ఎ ఓ పి ప్రియదర్శిని తెలిపారు. నారాకోడూరు లోని ఎంఎస్ శ్రీ వెంకట సాయి ఏజెన్సీస్ దుకాణం, జి డి సి ఎం ఎస్ లోని ఎరువుల నిల్వలను ఈ పి ఓ మిషన్ లో ఉన్న నిల్వలతో సరిపోల్చి పరిశీలించారు . సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాల్లోని ఎరువుల భౌతిక నిల్వలు ఈ పి ఓ ఎస్ మిషన్ తో పోల్చిచూసినప్పుడు రెంటి మధ్య తేడా ఉన్నట్లయితే ఫెర్టిలైజర్స్ కంట్రోల్ ఆర్డర్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నానో యూరియా వాడకం రైతులు అలవర్చుకోవాలని దీని వలన మొక్క ఏపుగా పెరిగేందుకు కావలసిన పోషకాలు , బలము వెంటనే మొక్కకు అందుతాయని వివరించారు. కార్యక్రమంలో

తనిఖీ చేస్తున్న అధికారులు

మండల వ్యవసాయ అధికారి పి ప్రియదర్శిని , నారాకోడూరు గ్రామ సర్పంచ్ వెలగా సాంబశివరావు, ఏ ఈఓ, ఎఎ, టిడిపి అధ్యక్షులు మైలా వెంకటరామరాజు , వెలగా గోపీనాథ్, పొందూరు భాస్కరరావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

అన్ని రంగాల ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - మేడికొండూరు

రాష్ట్రంలో అన్ని రంగాల్లో ఉన్న ప్రజలు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. మండలంలోని పేరేచర్ల ప్రాథమిక సహకార పరపతి సంఘ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం గురువారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కొర కు కోట్లాది రూపాయలు నిధులను హెచ్చించి పలు రకాల పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అనంతరం నూతనంగా వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్‌గా కాసమనేని శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేశారు. సొసైటీ నెంబర్లుగా పేరేచర్ల కు చెందిన దేవరకొండ సింహారాయులు భోగిపురం

నూతనంగా ఎన్నికైన చైర్మన్ ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్

గ్రామానికి చెందిన ఉడత వెంకట్రావు లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు పాములపాటి శివన్నారాయణ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పాములపాటి శ్రీనివాసు పేరేచర్ల గ్రామ సర్పంచ్ దేవరకొండ రాజ్ కుమార్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛను రద్దుయితే కొత్తగా దరఖాస్తులు చేసుకోండి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలో రద్దయిన వికలాంగుల పెన్షన్ దారులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించడంతో మళ్లీ కొత్తగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. మండల వ్యాప్తంగా 1012 వికలాంగ పెన్షన్ దారులు ఉండగా 131 మంది పెన్షన్లు రద్దు అయ్యాయి. ఇప్పటివరకు 90 మంది తిరిగి దరఖాస్తులు చేసుకున్నట్లు ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు తెలిపారు. రద్దయిన పెన్షన్ దారులకు సచివాలయ సిబ్బంది నోటీసులు జారీ చేస్తున్నారు. నోటీసులు అందుకున్న 25 రోజుల లోపు వీరు ఆధార్ కార్డు పాత సదరన్ సర్టిఫికెట్ జిరాక్స్ మరియు ఫోటోతో దరఖాస్తు అందించవలసి ఉంటుంది. ఇప్పటికే 90 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు .దరఖాస్తు చేసుకున్న అనంతరం ఎంపీడీవో పోర్టల్ లో వీరి పేరు నమోదు చేసిన తర్వాత వైద్య పరీక్షల నిమిత్తం స్లాట్ బుక్ చేసి వైద్య పరీక్షలు నిమిత్తం ఆసుపత్రికి రావాల్సి ఉంటుందని తేదీ మరియు ఆసుపత్రికి చిరునామాను తెలియజేస్తారు. తీవ్ర అనారోగ్యం బారిన పడిన వారిని డాక్టర్ల బఅందం ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారని ఆయన తెలిపారు . వీరు ఎవరికి పెన్షన్లు రద్దు కాలేదు కొందరికి మాత్రం జబ్బు నుండి కోలుకున్న వారికి పెన్షన్ నగదు తగ్గించారని తెలిపారు.

మదర్ థెరిస్సా పురస్కారానికి ఆళ్ల

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత డాక్టర్ ఆళ్ల నాగేశ్వరరావు మదర్ థెరిస్సా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 24న డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం మండలం, రావులపాడుకు చెందిన మదర్ థెరిస్సా ఎడ్యూకేషనల్ సొసైటీ 17 వ వార్షికోత్సవము సందర్భంగా నిర్వహించే సభలో పురస్కారాన్ని అందుకోనున్నట్లు, ఈ మేరకు సంస్థ ప్రతినిధులు పంపిన ఆహ్వానాన్ని గురువారం అందుకున్నట్లు ఆళ్ళ తెలిపారు.

నేడు జిఎంసి కార్మికులు, ఉద్యోగులకు ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి - గుంటూరు

జిఎంసి పరిధిలో పనిచేసే ప్రజారోగ్య, ఇంజినీరింగ్ కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యలపై ఫిర్యాదులు, అర్జీలు అందించేందుకు నేడు సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

ఎఎన్‌యులో బూట్ క్యాంప్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ త్రిబుల్ ఈ బ్లాక్ ప్రొఫెసర్ వై .ఆర్ .హరగోపాల్ రెడ్డి సెమినార్ హాల్ నందు గురువారం బూట్ క్యాంప్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాక్తాన్ (ఏ .క్యూ .వి .హెచ్,, 2025) ఆన్లైన్ బూట్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. అమరావతి క్వాంటం వ్యాలీ హెక్టాన్ కు ఇంజనీరింగ్ కళాశాల నుండి పది టీములు 60 మంది విద్యార్థినీ విద్యార్థులు, ఎంసీఏ విభాగము నుండి ఒక టీం ఆరుగురు విద్యార్థిని విద్యార్థులు ఈ ఆన్లైన్ బూట్ క్యాంపులో పాల్గొన్నారు.. ఎస్. పి .ఓ .సి .డాక్టర్ ఎండి. తౌసిఫ్ అహ్మద్ తెలిపారు ఈరోజు బూట్ క్యాంప్ లో శ్రీకఅష్ణదేవరాయ యూనివర్సిటీ అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ డాక్టర్ .సి .చంద్రమౌళి మాట్లాడుతూ ఐడియేషన్ మరియు ప్రాబ్లమ్స్ స్టేట్మెంట్స్ మరియు హ్యాక్తాన్ గురించి వివరించారు. బిట్స్ పిలాని, గోవా క్యాంపస్ ప్రొఫెసర్ ఇంద్రాక్షిరాయి చౌదరి మాట్లాడుతూ క్వాంటం మెకానిక్స్ మరియు క్వాంటం అలగార్థం గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. సిహెచ్. లింగరాజు అసిస్టెంట్ ప్రిన్సిపల్స్ డాక్టర్. ఎం. గోపికృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళి అధ్యాపక అధ్యాపక సిబ్బంది ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్నకప అధికారులు

మంగళగిరిలో నిషేధిత ప్లాస్టిక్ క్యారీ బ్యాగులపై దాడులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో గురువారం నిషేధిత ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడకంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఇంకా పలు దుకాణాలలో ప్లాస్టిక్ సంచులు వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అధికారుల నాలుగు బృందాలుగా ఏర్పడి మంగళగిరి తాడేపల్లి ప్రాంతాలలో ఉన్న హొటల్స్ లో, కిరాణా దుకాణాలపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ ఎండి రజియా బేగం, అడిషనల్ కమిషనర్ కె.శకుంతల, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావులు తనిఖీలు జరిపారు. దుకాణదారుపై జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేశారు.ప్రజలు కూడా ప్లాస్టిక్ సంచులు వాడరాదు. బదులుగా కాటన్, జ్యూట్ బ్యాగులు వాడే అలవాటు చేసుకోవాలి. లేకపోతే కాలుష్యం పెరిగి భవిష్యత్తులో తీవ్ర సమస్యలు వస్తాయి” అని పొల్యూషన్ బోర్డు అధికారులు హెచ్చరించారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

262వ రోజుకు చేసిన దీక్షలు

ప్రజాశ క్తి - తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావలసిన బకాయిల కోసం ఏ సి సి మెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 261 రోజులకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ కమిటీ సభ్యులు సిహెచ్ పిచ్చయ్య, వై.సాంబశివరావు, బి .సూర్యప్రకాశరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ సమస్య పట్ల ప్రభుత్వానికి ఇంత ఉదాసీనత వైఖరి తగదన్నారు. మంత్రి నారా లోకేష్ వెంటనే జోక్యం చేసుకొని జోక్యం చేసుకొని సమోసా పరిష్కరించాలని కోరారు.దీక్షలలో మహిళలు మొలకశారద, దేరంగుల రమణమ్మ, దామవరపు సువర్ణకుమారి, వైరమాదేవి, వి.రిబ్కా కూర్చున్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు విదుర్గారావు, యూనియన్ నాయకులు కె.స్టీవెన్, సుబ్బారావు, యహొషువా, బాషా, ఎం.గురవయ్య, తుపాకుల నాగేశ్వరావు, దుర్గాభవాని, ఇమాంబి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం రైతు సేవా కేంద్రంలో ప్రధానమంత్రి కృషి వికాస్ యువజన పథకం కింద రైతులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం కోఆర్డినేటర్, సహాయ వ్యవసాయ సంచాలకులు ఐ. సునీత ముఖ్య అతిథిగా పాల్గని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ %-% రసాయన ఎరువుల అధిక వాడకం భూమి సారాన్ని దెబ్బతీస్తోందని, భవిష్యత్‌లో దిగుబడులు తగ్గిపోవచ్చని హెచ్చరించారు. అందువల్ల రైతులు సాధ్యమైనంత వరకు జీవ ఎరువుల వాడకాన్ని పెంచాలని సూచించారు. జీవ ఎరువుల వాడకం పంటల పెరుగుదలకు సహజసిద్ధంగా ఉపయోగపడటమే కాకుండా భూమి ఆరోగ్యాన్ని కాపాడుతుందని ఆమె వివరించారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో సెక్రెటరీ, ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఆర్‌విఆర్ జెసి విద్యార్థులకు రూ.8.5 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు

ప్రజాశక్తి - గుంటూరు

ఈపామ్ కంపెనీ ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థులు 8 మందికి రూ.8.5 లక్షల ప్యాకేజీతో విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఉద్యోగ అవకాశాలు లభించటం అభినందనీయం అని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ కె.జగదీష్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాలలో అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు సి.హెచ్. శ్రీనివాసరావు, డాక్టర్ కె.సురేష్‌బాబు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

అభ్యుదయ కాలేజీలో ఇన్వెస్టర్స్ సదస్సు

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక అభ్యుదయ మహిళా డిగ్రీ కాలేజీలో ఇన్వెస్టర్స్ సదస్సు గురువారం జరిగింది. ద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన అధ్యాపకులు ఎం.రవితేజ ప్రసంగించారు. విద్యార్థి దశ నుండి ఎస్ఐపి ప్రోగ్రామ్ ద్వారా ఆర్థికలావాదేవీలు నిర్వహించవచ్చన్నారు. మ్యూచ్‌వల్ ఫండ్స్ గురించి వివరించారు. బి.కామ్ తర్వాత కామర్స్ విద్యార్థినులకు గల కెరీర్ అవకాశాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దీప్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలి

ప్రజాశక్తి - మేడికొండూరు

కౌలు రైతులకు గుర్తింపు కార్డులను వెంటనే ఇవ్వాలని కౌలుది సంఘం జిల్లా అధ్యక్షులు బొట్ల రామకృష్ణ అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో గ్రామ సమస్యల పరిశీలన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో 800 మంది కౌలు రైతులు వ్యవసాయం సాగు చేస్తుంటే కేవలం 81 మందికి మాత్రమే సిసిఆర్సి కార్డులు ఉన్నాయన్నారు. ప్రభుత్వానికి, దేశానికి, పరిశ్రమలకు ముడి సరుకు, ప్రజలకు ఆహార ధాన్యాలు పండించే కౌలు రైతులపట్ల ఇంత నిర్లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది అని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో రైతుల సంక్షేమమే ధ్యేయమని వాగ్దానాలు ఇచ్చిన ప్రభుత్వాలు అధికారం చేపట్టినక కౌలు రైతులను విస్మరించడం బాధాకరమని అన్నారు. కౌలు రైతులకు భూయజమాని తోటి ప్రమేయం లేకుండా కౌలు కార్డు ఇస్తానని హామీ మైమరచి, ఇప్పుడు అదే పాత చట్టంతో కౌలు గుర్తింపు కార్డులు కొనసాగి స్తున్నదని ఆగ్రహం చేశారు. కష్టపడి పంటల పండించిన పంటలకు ఈ ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇవ్వలేకపోయింది అని అన్నారు. ఇప్పటికైనా కౌలు రైతులను గుర్తించి అన్నదాత సుఖీభవ పథకం ప్రతి ఒక్క కౌరు రైతుకి వర్తించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలోఅనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని గ్రామ సచివా లయ కార్యదర్శి శ్రీనివాసరావుకి ఆ ప్రాంత ప్రజలు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో దుర్గం ఆంజనేయులు, కె.వెంకట రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు

శ్రీపురం గ్రామ పంచాయతీ సెక్రెటరీ వినపత్రం ఇస్తున్న కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొట్ల రామకృష్ణ

న్యాయవాద వృత్తిలో రాణించాలంటే అన్ని విషయాల పట్ల అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

న్యాయవాద వృత్తిలో రాణించాలనుకునే వారందరూ సమాజంలోని అన్ని విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ న్యాయ సలహాదారు కేంద్ర ప్రభుత్వ రెగ్యులేటరీ సంస్థల స్టాండింగ్ కౌన్సిల్ నర్రా శ్రీనివాసరావు అన్నారు. గురువారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిపార్ట్మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ ఆధ్వర్యంలో న్యాయ విద్యార్థులకు కెరీర్ ఇన్ లా అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా న్యాయ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.విజయలక్ష్మి వ్యవహరించారు. ముఖ్య అతిథి మరియు కీలకపాన్యాసకులుగా విచ్చేసిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు రోజుకు 14 నుంచి 18 గంటల పాటు కష్టపడితే ఆనక భవిష్యత్తు మొత్తం వారు ఉన్నతశ్రేణిలో రాణించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి వారి దగ్గర నుంచి సంగ్రహంగా వినటము మరియు చదివే చదువును సంగ్రహంగా అభ్యసించినప్పుడు మాత్రమే వారిలో రాణింపు ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వఅత్తి ప్రావీణ్యం సంపాదించడానికి దేశవ్యాప్తంగా జరిగి అన్ని జాతీయస్థాయి యూనివర్సిటీ స్థాయి ముట్ కొట్టు పోటీలలో పాల్గనడం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.విజయలక్ష్మి మాట్లాడుతూ వర్సిటీలో న్యాయ విద్యార్థుల న్యాయమూర్తి నైపుణ్యం మరియు విద్యా నాణ్యతల కోసం అధికార గణం ఎప్పటికప్పుడు ఎన్నో నాణ్యమైన సదుపాయాలను కల్పిస్తున్నారని పేర్కొన్నారు. తరానికి తరానికి మధ్య అంతరాయం లేకుండా ఆ విజయ పరంపరను కొనసాగించడానికి వర్సిటీ పూర్వ విద్యార్థుల విభాగంలోని ప్రముఖులను ఇలా అతిథులుగా ఆహ్వానించి వారి అనుభవాలతో అనేక అకడమిక్ మెలకువలను నేర్పించ డానికి తాము కఅషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్రా శ్రీనివాసరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి వెంకటరమణ, ఎస్ చంద్రశేఖర్, సతీష్ కుమార్ ఘంటా, సతీష్ కుమార్ చెన్నం, శివరాం, అభిలాష్ గోపీనాథన్, జ్యోతి సంపూర్ణ, పరుచూరు కుమారి, చెన్నారావు, అట్లూరిజాషువా డానియల్, గొడవర్తి కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

గ్రామంలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్య లను పరిష్కరిం చాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయ కులు జి.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. అనంతరం సచివాలయ అధికారులకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కౌలు రైతులకు భూ యజమాని సంతకంతో పనిలేకుండా కౌలు రైతులకు కౌలు రైతు కార్డులో ఇచ్చి పంట రుణాలు మంజూరు చేయాలని, అన్నదాత సుఖీభవ కౌలు రైతులకు వర్తింపచేయాలని, గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు చేసిన వారికి రావాల్సిన బకాయిలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కె.కోటేశ్వరరావు, వై.కృష్ణ, కె.తిరుపతిరావు ఎం.శ్రీనివాస్, సిఐటియు నాయకులు షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గుంటూరులో కిమ్స్ కడల్స్ సేవలు

కిమ్స్ కడల్స్ అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న డిఎంహెచ్‌ఓ

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరులోని కిమ్స్ శిఖర ఆస్పత్రిలో కొత్తగా అభివఅద్ధి చేసిన మాతాశిశువు సూపర్ స్పెషాలిటీ సేవల విభాగం అయిన కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలోని అత్యధిక పరికరాలు గల అంబులెన్స్‌ని గుంటూరు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ 'మాతాశిశు సంరక్షణలో ఇది సరికొత్త అధ్యాయమని, గుంటూరు ప్రాంతవాసులకు స్త్రీలు, పిల్లల సంరక్షణ విషయంలో అత్యున్నతస్థాయి వైద్యసేవలు అందించడానికి కిమ్స్ కడల్స్ ఆస్పత్రి గుంటూరుకు రావటం అభినందనీయం అన్నారు. ఆసుపత్రి వైద్యులు సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ అనిత, సీనియర్ పిల్లల వైద్యులు డాక్టర్ సాహితీ మాట్లాడుతూ ఇక్కడ నియోనాటల్ ఐసీయూ, పీడియాట్రిక్ కార్డియాలజీ, పీడియాట్రిక్ న్యూరాలజీ, పీడియాట్రిక్ నెఫ్రాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, పీడియాట్రిక్ కార్డియోథొరాసిక్ సర్జరీలు కూడా వస్తాయని, ఇలాంటి అత్యాధునిక వైద్యసేవలు కావాలంటే ఇప్పటివరకు హైదరాబాద్, బెంగళూరు లాంటి నగరాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఇక గుంటూరులోనే ఇవన్నీ అందు బాటులో ఉంటాయన్నారు. అత్యాధునిక వైద్యపరికరాలు ఉండటం వల్ల అన్నిరకాల వైద్య పరీక్షలు ఇక్కడే చేయించుకోవచ్చన్నారు. ఎలాంటి సంక్లిష్టమైన ప్రసవాల కేసులైనా ఇక్కడి నిపుణులైన వైద్యులు చూస్తారని చెప్పారు. కిమ్స్‌కడల్స్‌లో 10 మందికిపైగా సీనియర్ వైద్యులు, 100 మందికి పైగా సిబ్బంది రోజుకు 24 గంటలూ ఇక్కడి మాతాశిశు సంరక్షణ విభాగంలోని తల్లులు, పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటారన్నారు. ఎంఆర్ఐ, సీటీస్కాన్, ఫిజియోథెరపీ, చైల్డ్ డెవలప్‌మెంట్ యూనిట్ (సీడీయూ) లాంటి అత్యాధునిక పరికరాలు, సేవలు ఉంటాయని, అత్యంత క్లిష్టమైన ప్రసవాలు కూడా ఇక్కడ చేస్తారన్నారు. కార్యక్రమంలో పీడియాట్రిక్స్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ డాక్టర్ పల్నాటి బాలకృష్టారెడ్డి, సిఓఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల పెండింగ్ బకాయిలపై రండి.. టీతాగుతూ మాట్లాడుకుందాం..

టీ తాగుతూ మాట్లాడుతున్న ఉద్యోగులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల పెండింగ్ బకాయిలు పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క కార్యాలయంలో ప్రతి ఒక్క ఉద్యోగి రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమం నిర్వహించారు. పెండింగ్ బకాయిల చర్చ జరిగే విధంగా ప్రతి ఒక్కరు కఅషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ కె.ఆర్.సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యంలో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ కుమార్, గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాష, మంగళగిరి తాలూకా యూనిట్ అధ్యక్షులు మురళి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గుంటూరు నగరపాలక సంస్థ

రెవెన్యూ సెక్షన్

సిహెచ్. ఓబులేసు అడిషనల్ కమీషనర్

శ్రీనివాసరావు
డిప్యూటీ కమీషనర్

వెంకట కృష్ణయ్య
డిప్యూటీ కమీషనర్

మదన్ గోపాల్
రెవెన్యూ ఆఫీసర్
పి.లీలరాణి
రెవెన్యూ ఇన్‌స్పెక్టర్
నాగరాజు
రెవెన్యూ ఇన్‌స్పెక్టర్
రేణుక దుర్గాభవానీ
రెవెన్యూ ఇన్‌స్పెక్టర్

ఎండి.సాదిక్‌పాషా
రెవెన్యూ ఆఫీసర్
షేక్ ఖాజావలి
రెవెన్యూ ఇన్‌స్పెక్టర్
ఎం.కాశియ్య
రెవెన్యూ ఇన్‌స్పెక్టర్

ఎస్‌కె.ముజుబర్ రహిమాన్
రెవెన్యూ ఆఫీసర్
కె.జ్యోతిర్మయి
రెవెన్యూ ఇన్‌స్పెక్టర్
డి.వినాయకరావు
రెవెన్యూ ఇన్‌స్పెక్టర్

ఎ.రవికిరణ్ రెడ్డి
రెవెన్యూ ఆఫీసర్
కె.సుబ్బారావు
రెవెన్యూ ఇన్‌స్పెక్టర్
పి.వెంకటరావు
రెవెన్యూ ఇన్‌స్పెక్టర్